క్లుప్తంగా

రూ.40 లక్షల గ్రాంట్‌ను అందుకున్న విద్యార్థులు

బాలానగర్: జేఎన్‌టీయూలోని యూసీఈఎస్ టీహెచ్‌లో సివిల్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ బీటెక్ ఐడీపీ విద్యార్థి, క్యాప్సుల్ అనే స్టార్టప్ వ్యవస్థాపకుడు ఆర్. నితిన్ భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క టెక్నాలజీ ఇంక్యుబేషన్, డెవలప్‌మెంట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ పథకం కింద ఎంఎస్ఎంఈ-ఆలీప్-వుయ్‌హబ్ ద్వారా 40 లక్షల రూపాయల గ్రాంట్‌ను అందుకున్నారు. థర్డ్ ఇయర్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కె. కావ్య, పి. శివ స్టార్టప్ సహ వ్యవస్థాపకులు. అర్బన్ ఎయిర్ మొబిలిటీ వెహికల్ ప్రోటోటైప్ అభివృద్ధి కోసం ఈ గ్రాంట్ అందుకున్నారు. వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు స్టార్టప్ సభ్యులను అభినందించారు. ప్రోటోటైప్ పూర్తి చేయడానికి వారికి తమ మద్దతు, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. క్యాప్సుల్ అనేది ప్రస్తుతం జేహబ్-దేశిలో ఇంక్యుబేట్ చేయబడిన స్టార్టప్ అని డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్, స్టార్టప్‌ల డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి తెలిపారు.

పాఠశాలకు చేయూత

మూసాపేట: మూసాపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంగళవారం తేజో సూర్య చారిటుబల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్ ఇన్సినరేటర్‌ను అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జిద్దు సూర్య మాట్లాడుతూ.. ఈ సదుపాయం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి, సంస్థ ప్రతినిధులు సమన్ సర్కార్, రాజ్‌సింగ్, శ్రీవాస్తవ, రవీంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

9 మంది వ్యభిచారుల అరెస్టు

మూసాపేట: వీధి వ్యభిచారం చేస్తున్న 9 మందిని అరెస్టు చేసిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో 9 మంది మహిళలు రోడ్డుపై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తూ అసభ్య సైగలు చేస్తున్నారు. వారిని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించి స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి బైండోవర్ చేశారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశానికి హాజరైన కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి విమ్బల్కర్

- కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక
- ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి విమ్బల్కర్
- కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

మూసాపేట: పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమన్వయంతో ముందుకె వెళ్లాలని ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి విమ్బల్కర్ అన్నారు. కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం మూసాపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం కార్యకర్తల విస్తృతస్థాయి బండి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ పట్ల అంకితభావం, ప్రజా సేవా దృక్పథం ఉన్న వ్యక్తినే కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేసి జిల్లా అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం ఆమె కార్యకర్తలతో వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. సమా వేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేంద్ర, కర్క పెంటయ్య, సంజీవరావు, తూము మనోజ్ కుమార్, సతీష్ రెడ్డి, వినయ్‌కుమార్, గంధం రాజు, జీహెచ్‌ఎంసీ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, తూము సచిన్, సలీం పాల్గొన్నారు.

లక్ష రూపాయల విరాళం అందజేత

కూకట్‌పల్లి: సీనియర్ సిటిజన్స్‌ను ఆదరించడమే కాక గౌరవించడం ద్వారా భవిష్యత్ తరాలకు మార్గదర్శకం చూపించినట్లు అవుతుందని ఏడీఆర్ ట్రస్ట్ చైర్మన్ దామోదర్‌రావు అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కూకట్‌పల్లి చాప్టర్ వారికి లక్ష రూపాయలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులు చిన్నతనం నుండే చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి, శ్రీ వివేకానందనగర్ కాలనీలో 60 ఏళ్లకు పైగా ఉన్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌గా ఏర్పాటు చేసుకొని ఫిజియోథెరపీతో పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు రామచంద్రారెడ్డి, సీతారామారావు, శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న ఏడీఆర్ ట్రస్ట్ చైర్మన్ దామోదర్‌రావు

ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గుర్తుంచుకొని ఓటు వేస్తారన్న నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు మళ్లీ కాంగ్రెస్ మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబిహా బేగం

ప్రజలకు పథకాలను వివరించాలి

ఆల్విన్‌కాలనీ: వార్డు కార్యాలయానికి వచ్చే ప్రజలకు పథకాల వివరించి సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది కృషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శంషీగూడలోని వార్డు కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఉచిత కరెంటు, గ్యాస్‌కు సంబంధించిన పథకాల లబ్ధి కోసం ప్రజలు ఎక్కువ మంది వస్తున్నారని సిబ్బంది కార్పొరేటర్‌కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం సూచనలు, సలహాలు ఇవ్వాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, లింగం, సత్తయ్య, ప్రభావతి పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

పైపులైన్ పనులు పూర్తి చేయాలి



వివరాలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: పైపులైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ గుట్టపైన మంచినీటి సరఫరా పైపులైన్ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో జాహెద్ షరీఫ్ బాబా, బీఆర్ఎస్ రాజు, కల్యాణ్ నాయక్, పార్వతమ్మ, రేవతి, సన్నజాజుల లక్ష్మి, శమ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



శుభాకాంక్షలు తెలుపుతున్న దేవరపల్లి సురేందర్ రెడ్డి, దేవరపల్లి తరుణ్ రెడ్డి తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు దేవరపల్లి సురేందర్ రెడ్డి, దేవరపల్లి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.